# 16. ఊరికి పోదాం



అబ్దుల్లా వాళ్లబంధువుల ఇంట్లో పెళ్ళికి అమ్మా నాన్నలతో కలిసి ముంబాయి బయలుదేరాడు. వాళ్లంతా కలిసి ఇంటి నుంచి రైల్వేస్టేషన్‌కు  లో వెళ్లారు. ప్లాట్‌ఫారంమీదికి ముంబాయి వెళ్లే  వచ్చి ఆగింది. అబ్దుల్లా, వాళ్ల అమ్మానాన్నా ముంబాయి వెళ్లే  ఎక్కారు. రైలులో రాత్రంతా ప్రయాణంచేసి ఉదయం ముంబాయికి చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌కు దగ్గరగా ఉన్న బంధువుల ఇంటికి  లో వెళ్లారు. ఉదయం అమెరికానుంచి పెళ్లికి వస్తున్న, వాళ్ల మామయ్యను కలుసుకోవడానికి  లో విమానాశ్రయానికి వెళ్లారు. అక్కడ  చూశారు.  దిగిన మామయ్యను కలుసుకొని అందరూ  లో ఇంటికి చేరుకొన్నారు. సాయంత్రం  లో సముద్రం మధ్యలో ఉన్న ఎలిఫెంటా గుహలకు వెళ్లారు. మరుసటి రోజున పెళ్లి బాగా జరిగింది. పెళ్లి సామాన్లు  లో వేసుకొని అందరూ తిరుగు ప్రయాణమయ్యారు.


SCERT, TELANGANA

ప్రయాణం అంటే ఏమిటి?

అబ్దుల్లా ఏ ఏ వాహనాలలో ప్రయాణించాడు?

ఏ ఏ వాహనాలు చూశాడు?

పై వాహనాలలో మీరు వేటిని చూశారు? వేటిలో ప్రయాణించారు?


   

 తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2021-22



అబ్దుల్లా ఏయే వాహనాలు చూశాడో, వేటిలో ప్రయాణించాడో తెలుసుకున్నారు కదా! వాహనాలు ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి ఉపయోగపడతాయి. వీటిలో ప్రయాణం చేసి మనం వెళ్లాలనుకున్న ప్రాంతాలకు చేరవచ్చు.

ఇప్పటి వరకు వివిధ రకరకాల వాహనాలను గురించి తెలుసుకున్నారు కదా! వీటిలో కొన్ని నీటిలో ప్రయాణిస్తాయి, మరికొన్ని గాలిలో ప్రయాణిస్తాయి, ఇంకొన్ని నేలమీద ప్రయాణిస్తాయి. కింది చిత్రాన్ని చూడండి. ఏవేవి ఎక్కడ ప్రయాణిస్తున్నాయో చెప్పండి.





నేలమీద, నీటిమీద, గాలిలో ప్రయాణించే వాహనాలు మీకు తెలుసా? వాటి పేర్లను కింది పట్టికలో రాయండి.

| నేలమీద ప్రయాణించేవి | నీటిలో ప్రయాణించేవి | గాలిలో ప్రయాణించేవి |
|---|---|---|
| | | |

మీ ఊరిలో ఏ ఏ రకాల వాహనాలు ఉన్నాయి?


SCERT TELANGANA







కింది చిత్రాలు చూడండి. వీటిలో మీ ఊరిలో ఉపయోగించేవాటికి రంగులు వేయండి.



SCERT, TELANGANA

మీ ఊరిలో వేటిని ప్రయాణానికి ఉపయోగిస్తున్నారో గుర్తించారు కదా! ఇవి కాకుండా ఇంకా ఏయే వాహనాలను మీ ఊరిలో ప్రయాణించడానికి ఉపయోగిస్తారు?





మీరున్న చోటునుంచి దగ్గరి ప్రాంతాలకు వెళ్లడానికి ఏ వాహనాలను ఉపయోగిస్తారు? దూరంగా ఉన్న ఊర్లకు వేటిలో వెళ్తారు. సుదూర ప్రాంతాలకు వేటిలో వెళ్తారో చెప్పండి. వాటిని కింది పట్టికలో రాయండి.

| దగ్గరి ప్రాంతాలకు వెళ్లడానికి | దూర ప్రాంతాలకు వెళ్లడానికి | చాలా దూర ప్రాంతాలకు (సుదూర ప్రాంతాలకు) వెళ్లడానికి |
|---|---|---|
| | | |

ప్రయాణించే దూరం, అవసరాన్ని బట్టి వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తారు. దగ్గరగా ఉండే ప్రదేశానికి నడిచి వెళతారు. సైకిల్, ఆటో, రిక్షా, పడవ, గుర్రపు బండి వంటి వాహనాలపై కూడా వెళతారు. దూరంగా ఉండే ప్రాంతాలకు బస్సు, రైలు, కారు, మోటార్ సైకిల్, జీపు వంటివాటిల్లో వెళతారు. చాలా దూర ప్రాంతాలకు, విదేశాలకు విమానాలలో, ఓడలలో ప్రయాణిస్తారు.



సూరారం ఊరు అడవికి దగ్గరగా ఉంది. ఆ ఊరిలోనివాళ్లు అప్పుడప్పుడు అడవికి వెళుతూ ఉంటారు. బంక, తేనె, కుంకుడుకాయలు మొదలయిన వాటికోసం అడవికి వెళతారు. అయితే అడవిలోకి పోవడానికి రోడ్డు లేదు.

వీళ్ళు అడవిలోకి వెళ్లడానికి దేనిపైన వెళతారో ఆలోచించండి.

సూరారం ఊరికి బస్సులు కూడా వస్తాయి. సూరారంనుంచి ఇంకా దూరంగా ఉండే గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంవల్ల బస్సులు వెళ్లవు. మరి ఇలాంటి గ్రామాలకు ఎలా వెళతారు? శివరాత్రికి సూరారం ఊర్లోనివాళ్లందరూ మల్లన్న జాతరకు వెళ్లాలనుకున్నారు. ఇందుకోసం వాళ్లు ఒక బస్సును మాట్లాడుకున్నారు. బస్సులో అందరూ శివరాత్రికి మల్లన్న జాతరకు కొమరవెల్లి వెళ్లి వచ్చారు.



- ఏయే సందర్భాలలో ప్రత్యేకంగా బస్సులు మాట్లాడుకుని వెళతారు?
- ఒకవేళ ఆ ఊళ్లకు బస్సులు లేకుంటే ఎలా వెళతారు?

బస్సు సౌకర్యంలేని ఊర్లు ఇంకా ఉన్నాయి. ఇలాంటి ఊర్లలో ఏయే ప్రయాణ సాధనాలు ఉంటాయి? అలాగే కొన్ని ఊళ్లకు బస్సులు రావు. అలాంటి ఊళ్లలోని వాళ్లు ఎలా ప్రయాణాలు చేస్తారు?

కింది ప్రయాణ సాధనాల పేర్లను చదవండి. వాటిలో ఏవేవి, ఏయే ప్రాంతాల్లో ఉపయోగిస్తారు? ఆలోచించి రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సైకిల్ | ఎడ్లబండి | ఆటో | స్కూటర్ | ట్రాక్టర్ | రిక్షా |
| జీప్ | బస్సు | వ్యాన్ | లారీ | బైక్ | పడవ |

SCERT, TELANGANA





| అటవీప్రాంతంలో తిరగడానికి ఉపయోగపడేవి | రోడ్డులేని ఊర్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి | బస్సులేని ఊర్ల నుంచి ఇతర ఊర్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి | జాతరలకు, పెళ్లిళ్లకు వెళ్లడానికి ఉపయోగపడేవి |
|---|---|---|---|
| | | | |



ప్రతి ఊరిలోని వాళ్లకూ ప్రయాణం చేయడానికి రకరకాల వాహనాలు అవసరమౌతాయి. చాలా ఊర్లకు రోడ్డు సౌకర్యం ఉంది. ఇలాంటి ఊర్లకు బస్సులు వస్తాయి. బస్సులలో ఇతర ఊర్లకు వెళతారు. రోడ్డు సౌకర్యం లేని ఊర్లో వాళ్లు ఇతర ఊర్లకు వెళ్లడానికి ఎడ్లబండ్లను, సైకిళ్లను, మోటార్ సైకిళ్లను, ఆటోలను, జీపులను ఉపయోగిస్తారు.



SCERT, TELANGANA






తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2021-22

బండ్లను లాగడానికి ఎడ్లను ఉపయోగిస్తాం. కొన్ని బండ్లను లాగడానికి గుర్రాలను కూడా కడతారు. ఏనుగులు, గాడిదలు, ఒంటెలను కూడా ప్రయాణాలకు ఉపయోగిస్తారు. కింది చిత్రాలు చూడండి. వీటిని మీరెప్పుడైనా చూశారా?











ఈ మధ్య కాలంలో ఎడ్లబండ్ల, గుర్రపు బండ్ల వాడకం తగ్గింది కదా! ఎందుకో ఆలోచించండి.

కొన్ని ఊర్లలో పెళ్లిళ్లకు, జాతరలకు వెళ్లడానికి బస్సు, వ్యాన్, లారీ, ట్రాక్టర్లలో వెళుతూంటారు. మరికొన్ని ఊర్లలో ఇప్పటికీ కూడా ఎడ్లబండ్లపైనే ఒక ఊరి నుంచి మరొక ఊరికి వెళుతూంటారు.

మరి మీ ఊరిలో జాతరలు, పెండ్లిళ్లు వంటివాటికి వేటిపైన వెళతారు?



కొంతమంది వాళ్ల ఊరిలో పనులు దొరకక వేరే ఊళ్లకు వలస వెళుతుంటారు. ఇలాంటి వాళ్లు తమకు అవసరమైన సామగ్రిని తమతో తీసుకెళతారు. ఇందుకోసం ఎడ్లబండి, ట్రాక్టర్లు, వ్యాన్‌లమీద వెళుతుంటారు. కొన్ని ప్రాంతాలలో పడవల్లో కూడా ప్రయాణం చేస్తుంటారు.

SCERT, TELANGANA








## ఇలా ప్రయాణం చేయవచ్చా?

కింది చిత్రాలు చూడండి. వేటిలో ప్రయాణం చేస్తున్నారు? ఇలా ప్రయాణం చేయడంవల్ల ఏం జరగవచ్చు? ఆలోచించండి.














వీటిద్వారా మీరేం తెలుసుకున్నారో చెప్పండి. చిత్రాల్లో ఉన్న విధంగా ప్రయాణం చేయడం ప్రమాదకరం. ఇలాంటి ప్రయాణాలు చేయగూడదు.





తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2021-22



## ఇప్పుడు మనం చూస్తున్న వాహనాలు గతంలో కూడా ఉండేవా?

ఇప్పుడు ఆటోలు, స్కూటర్లు, సైకిళ్లు, బస్సులు, రైళ్లు, విమానాలు, పడవలు మొదలయిన వాటిని ప్రయాణాలు చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఇవి పూర్వకాలంలో కూడా ఉండేవా? ఇవి లేని కాలంలో ఎలా ప్రయాణం చేసేవారు? మీరు మీ ఊరిలోని పెద్దవారిని లేదా తాతయ్యను లేదా ముసలివాళ్లను, అమ్మమ్మను, నాన్నమ్మను ఇలా ఎవరినైనా అడగండి. వాళ్లు చిన్నతనంలో ఎక్కడికైనా ప్రయాణించాలంటే ఎలా ప్రయాణం చేసేవారు? తెలుసుకొని చెప్పండి.



## మీరూ ఇలా చేయగలరా?



కొన్ని ఖాళీ అగ్గిపెట్టెలు తీసుకోండి. అగ్గిపెట్టెలన్నింటినీ ఒక దానితో ఒకటి దారంతోగాని తీగతో గాని కట్టండి. ప్రతి పెట్టెకూ ఇంజక్షన్ సీసా మూతకు ఉపయోగించే రబ్బరులను చక్రాలుగా బిగించండి. ముందున్న అగ్గిపెట్టెకు దారం కట్టి లాక్కుంటూ వెళ్ళండి. అగ్గిపెట్టె రైలుతో ఆటలు ఆడుకోండి. అగ్గిపెట్టెలతో కాకుండా ఇంకా వేటితో ఇలా తయారు చేసుకోవచ్చు? చేసి చూడండి.

### కీలక పదాలు

| | | |
|---|---|---|
| 1. ప్రయాణం | 2. ప్రయాణ సాధనాలు | 3. వాహనాలు |
| 4. గాలిలో ప్రయాణించేవి | 5. నీటిమీద ప్రయాణించేవి | 6. నేలమీద ప్రయాణించేవి |
| 7. ప్రయాణానికి జంతువులు | 8. ప్రయాణాల్లో ప్రమాదాలు | 9. పూర్వకాలంలోని ప్రయాణ సాధనాలు |

### మనం నేర్చుకున్నవి

- ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతం వెళ్ళడానికి వాహనాలను ఉపయోగిస్తారు.
- ప్రయాణానికి బస్సు, ఆటో, రైలు, విమానం, పడవ లాంటి సాధనాలను ఉపయోగిస్తారు.
- ఎడ్లబండ్లు, గుర్రపుబండ్లను కూడా ప్రయాణానికి ఉపయోగిస్తారు. అలాగే ఒంటెలను, గాడిదలను, ఏనుగులను కూడా అక్కడక్కడ ప్రయాణానికి వాడుతున్నారు. అయితే వీటి వాడకం తగ్గింది.
- ప్రయాణించే దూరం, అవసరాన్ని బట్టి వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తారు.
- కిక్కిరిసిన వాహనాలలో, ఎక్కువమంది ఎక్కిన ఆటోలలో ప్రయాణించడం ప్రమాదకరం. అలాగే ప్రైవేటు వాహనాలైన జీపులు, ట్రాక్టర్లు, లారీలు మొదలయిన వాటిలో ప్రయాణం చేయగూడదు.

SCERT, TELANGANA





## ఇవి చేయండి



### విషయావగాహన

1. ప్రయాణం అంటే ఏమిటి? మీరు ఏయే వాహనాల్లో ప్రయాణించారు?

2. కింది వాహనాల పేర్లు చదవండి. వాటిని పట్టికలో రాయండి.

లారీ, బస్సు, ఆటో, రైలు, ట్రాలీ ఆటో, విమానం, పడవ, గాడిద, గుర్రం, ఎడ్లబండి, హెలికాప్టర్, జీపు, గుర్రపు బండి, గాడిద, సైకిలు, రిక్షా, ఒంటె, ఏనుగు, ట్రాక్టర్.

| నేలమీద వెళ్లేవి | నీటి మీద వెళ్లేవి | గాలిలో వెళ్లేవి |
|---|---|---|
| | | |

3. సైకిల్‌కు, మోటర్ సైకిల్‌కు మధ్య పోలికలు, భేదాలు రాయండి.

4. ఏయే జంతువులను ప్రయాణం చేయడానికి ఉపయోగిస్తారు?

5. చిత్రాలు చూడండి.





చిత్రాల్లో చూపిన విధంగా ప్రయాణించడం ప్రమాదకరం. ఎందువల్లనంటే........................


..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

SCERT TELANGANA








తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ 2021-22



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. మీకు నచ్చిన రెండు వాహనాల బొమ్మలు గీయండి. పేర్లు రాయండి.



## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. ఆదివారంనాడు ఒక గంటసేపు మీ వీధిలో తిరిగిన వాహనాలను చూడండి. పట్టికలో రాయండి.

| తిరిగిన వాహనం పేరు | తిరిగినవాటి సంఖ్య |
|---|---|
| | |
| | |
| | |
| | |

- ఏ వాహనాలు ఎక్కువగా తిరిగాయి? ఏ వాహనాలు తక్కువగా తిరిగాయి?

2. బంకమట్టి, చొప్పబెండ్లు, అట్టముక్కలతో బస్సును / బండిని తయారుచేయండి. ప్రదర్శించండి.



## ప్రశంస

1. ప్రయాణానికి వాహనాలే కాకుండా, జంతువులు కూడా ఉపయోగపడుతున్నాయి కదా! వాటిపట్ల మనం ఎలా ఉండాలి?

2. మీ తరగతిలో బస్సు / బండి బొమ్మలు ఎవరు బాగా తయారు చేశారు? అవి మీకు ఎందుకు బాగా నచ్చాయి ?



## ప్రశ్నించడం

1. గతంలో ప్రయాణించడానికి వేటిని ఉపయోగించేవారో తెలుసుకోడానికి అబ్దుల్లా తాతయ్య దగ్గరకు వెళ్లాడు. అబ్దుల్లా తాతయ్యను ఏమేమి ప్రశ్నలు అడిగి ఉండవచ్చు.



## నేనివి చేయగలను



| | | |
|---|---|---|
| 1. | మా ప్రాంతంలో ఏ ఏ వాహనాలు తిరుగుతున్నాయో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | ప్రయాణసాధనాల గురించి వివరిస్తాను. వాటిని పట్టికలో రాస్తాను. | ఔను / కాదు |
| 3. | వాహనాల బొమ్మలు గీయగలను. | ఔను / కాదు |
| 4. | ఏయే సందర్భాలలో ఏయే వాహనాలను ఉపయోగిస్తారో చెప్పగలను. | ఔను / కాదు |
| 5. | ప్రయాణానికి ఏయే జంతువులను ఉపయోగిస్తారో చెప్పగలను. | ఔను / కాదు |
| 6. | ప్రయాణసాధనాలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |

SCERT, TELANGANA



